# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 266 (కాంప్లిమెంటరీ కాపీ) 28-6 - 2024 పేజీలు : 12

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో

అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని


నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## గొంతులో పెరిగిన వెంట్రుక..

ఎట్టకేలకు విముక్తి!



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

ఆస్ట్రియాకు చెందిన 52 ఏళ్ల చైన్ స్మోకర్‌కు 2007లో గొంతులో 9 వెంట్రుకలు మొలిచాయి. వాటిని శాశ్వతంగా తొలగిస్తామని, అందుకు స్మోకింగ్ మానేయాల్సి ఉంటుందని అప్పట్లో వైద్యులు చెప్పగా, అతడు ఒప్పుకోలేదు. ఇన్నేళ్లుగా వాటిని తాత్కాలికంగా తీయించుకుంటూ నరకం అనుభవించాడు. ఇక భరించలేక ఎట్టకేలకు స్మోకింగ్ మానేసి సర్జరీ చేయించుకున్నాడు. సర్జరీ సక్సెస్ అని, గొంతులో ఇక వెంట్రుకలు రావని వైద్యులు చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నాడు.

## త్వరలో ఈ మొబైల్స్‌లో వాట్సాప్ పనిచేయదు!




ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

భద్రతాపరమైన కారణాలు, యాప్ పనితీరును మెరుగుపరచడానికి 35 రకాల మొబైల్స్‌లో త్వరలోనే వాట్సాప్ సేవలు నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అందులో శాంసంగ్, మోటరోలా, హువాయి, సోనీ, ఎల్జీ, ఆపిల్, లెనోవో వంటి ప్రముఖ బ్రాండ్‌లు ఉన్నాయి. ఆగకుండా సేవలు పొందడానికి వినియోగదారులు వెంటనే తమ ఫోన్లను అప్డేట్ చేసుకోవాలని సూచించింది

## అమెరికాలో తెలుగుభాషకు 11వ ర్యాంక్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలుగు భాష అమెరికాలో దూసుకుపోతోంది. అత్యంత జనాదరణను సొంతం చేసుకుంటోంది. అమెరికాలో అత్యధికంగా ప్రజలు మాట్లాడే విదేశీ భాషల్లో తెలుగు 11వ స్థానంలో ఉంది. అమెరికాలో అత్యధికులు మాట్లాడే భాషల్లో నంబర్ 1స్థానంలో హిందీ, నంబర్2 స్థానంలో గుజరాతీ, నంబర్ 3స్థానంలో తెలుగు ఉంది. అమెరికా సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలను వెల్లడించారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రన్న



ఆరుద్ర కూతురు వైద్యానికి 5 లక్షల సాయం

ప్రజా గొంతుక న్యూస్/ ఏపీ

వైఎస్సార్సీపీ హయాంలో నరక యాతన అనుభవించిన కాకినాడకు చెందిన ఆరుద్రకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నేరవేర్చారు. వెన్నుపూస తీవ్రంగా దెబ్బతిని అచేతనమై, వీల్ చైర్‌కే పరిమితమైన ఆరుద్ర కూతురు సాయిలక్ష్మీచంద్ర వైద్యం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షల సాయాన్ని అందజేశారు. సచివాలయంలో బాధితులకు సీఎంఓ అధికారులు చెక్‌ను అందజేశారు. జగన్ ప్రభుత్వంలో తనపై అక్రమంగా కేసులు పెట్టి వేధించారని, నాడు ప్రతిపక్ష నేతగా అండగా నిలిచిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అన్ని విధాలా ఆదుకున్నారని ఆరుద్ర తెలిపారు.గత ప్రభుత్వంలో మంత్రి దాడిశెట్టి రాజా వద్ద గన్ మెన్లుగా పని చేస్తున్న కానిస్టేబుళ్లు, తనను తీవ్రంగా వేధించడంతో అప్పట్లో తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద ఆరుద్ర ఆత్మహత్యాయత్నం చేశారు. మంత్రి అండతో తనను వేధిస్తున్న వారి పై కేసులు పెట్టాలని కోరితే తన పైనే అక్రమ కేసులు నమోదు చేసి వేధించిన్నట్లు బాధితురాలు గుర్తు చేశారు.

## నేపాల్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు..



వరదలు, కొండ చరియలు విరిగిపడి 14మంది మృతి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

నేపాల్‌లో రుతుపవనాల రాకతోనే వినాశనం మొదలైంది. నేపాల్‌ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోతగా కురుస్తున్న వర్షాలతో జనజీవితం స్తంభించిపోయింది. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. పిడుగుల వర్షానికి తోడు వరదలు బీభత్సం సృష్టించాయి. ఆ దేశవ్యాప్తంగా 24 గంటల్లో 14 మంది మరణించారు. హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఆర్‌ఎంఎ) రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతోందినేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల చాలాచోట్ల కరెంట్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థ దారుణంగా దెబ్బతింది. ఇక ఇప్పటివరకు కొండచరియలు విరిగిపడి ఎనిమిది మంది, పిడుగుపాటు కారణంగా ఐదుగురు, వరదల కారణంగా ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క లామ్‌జంగ్‌లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందడంతో అత్యధిక సంఖ్యలో మరణాలు సంభవించాయి. జూన్ 26, 2024న రుతుపవనాల సీజన్ ప్రారంభమైనప్పటి నుండి, మొత్తం 28 మంది మరణించినట్లు నేపాల్ హోం మంత్రిత్వ శాఖ రికార్డులు చెబుతున్నాయి.భారీ వర్షాలకు మేలంచి, ఇంద్రావతి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటు కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఒక్కసారిగా ముంచెత్తిన వరదతో.. స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. భారీ వర్షాలకు ఒక్కసారిగా నదులు ఉప్పొంగగా.. కొండచరియలున్న ప్రాంతాల్లో వరద ఉధృతి ఎక్కువగా కనిపించింది...

## ఢిల్లీ మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::



నా పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసింది.. అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పనిచేస్తా.. అధ్యక్షుడి నియామకంపై నాకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏది లేదు.. అధిష్టానం ఎవరిని నియమించినా వారితో కలిసి పనిచేయడమే నా బాధ్యత.. నా పదవి కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చింది.. పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచాం-సీఎం రేవంత్‌రెడ్డి..

## ఓమ్నీ వ్యాన్ నడిపిన కెసిఆర్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్ :

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ స్టీరింగ్ పట్టారు. కొన్ని నెలల కింద కాలు ఆపరేషన్ అయిన తర్వాత కేసీఆర్ కర్ర సహాయంతో నడిచిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులుగా కర్ర లేకుండా నడుస్తున్న కేసీఆర్‌కు మ్యానువల్ కారు నడిపి చూడమని డాక్టర్ల సూచన చేశారు. ఈ మేరకు మాజీ సీఎం తన పాత ఓమ్నీ వ్యాన్ నడిపారు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## రాజ్యసభ చైర్మన్ తో బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతల భేటీ

ప్రజా గొంతుక న్యూస్ /న్యూఢిల్లీ

రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ తో గురువారం ఢిల్లీలో భేటీ అయిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ బండి పార్థసారథి రెడ్డి లు



## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్

సీఎం వరంగల్ పర్యటన నేపథ్యంలో అధికారులతో మంత్రులు కొండా సురేఖ, సీతక్క సమీక్ష.సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా ఎమ్మెల్యేలు, మేయర్ గుండు సుధారాణి, ఉన్నతాధికారులు. సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీతక్క ఆదేశాలు.సీఎం ప్రారంభించబోయే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికారులకు పలు సూచనలు చేసిన సీతక్క.

## కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు డిమాండ్ చేస్తేనే కమిషన్ వేశాం

ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



విద్యుత్ కొనుగోళ్లు, ప్రాజెక్ట్ ల నిర్మాణాలపై కేసీఆర్, జగదీశ్ రెడ్డి లు కోరితేనే విచారణ కమిషన్ వేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలోనే మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి దమ్ముంటే విద్యుత్ కమిషన్ వేయాలని సవాల్ చేసిన విషయాన్ని తెలియజేశారు,విద్యుత్ కొనుగోళ్లు, ప్రాజెక్ట్ ల నిర్మాణాలపై కేసీఆర్, జగదీశ్ రెడ్డి లు కోరితేనే విచారణ కమిషన్ వేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలోనే మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి దమ్ముంటే విద్యుత్ కమిషన్ వేయాలని సవాల్ చేసిన విషయాన్ని తెలియజేశారు, వాళ్ల డిమాండ్ మేరకే విచారణ కమిషన్ వేశామని, విచారణ మొదలై నోటీస్ లు రాగానే కమిషన్ ఏర్పాటును తప్పు పడుతున్నారన్నారు. తాము సిట్టింగ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు కోసం చీఫ్ జస్టిస్ కు లేఖ రాశామని, అయితే సిట్టింగ్ జడ్జిలను ఇవ్వలేమని చెప్పారని, దీంతో తాము రిటైర్డ్ జడ్జీతో కమిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. జస్టిస్ నరసింహా రెడ్డి విచారణ కమిషన్ వేయడం తప్పా..అని ప్రశ్నించారు.



# జిల్లా సొసైటీ అధికారుల.నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జిల్లా అధికారుల హౌజ్ బిల్డింగ్ మ్యుచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్-మంచిర్యాల జిల్లా సభ్యుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు చాతరాజుల దుర్గాప్రసాద్ (ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి.) తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్కు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసినట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా యస్. కిషన్ (జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి), కోశాధికారిగా ఏ.పురుషోత్తం (జిల్లా వయోజన విద్య శాఖ ప్రాజెక్టు అధికారి), ఉపాధ్యక్షులుగా వి.గణపతి నాయక్ (జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి), ఆర్.శైలజ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి), అసిసోయట్ ప్రెసిడెంట్గా డి. వెంకటేశ్వర్రావు (జిల్లా పంచాయతీ అధికారి), కె. చిన్నయ్య (జిల్లా సంక్షేమాధికారి), సంయుక్త కార్యదర్శులుగా యస్. యాదయ్య (జిల్లా విద్యాధికారి), యన్.రాజేశ్వరి (జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి), యం.గంగారం (జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి), కె. తిరుపతి (లీడ్ డిస్ట్రిక్ మేనేజర్), ఆర్గనైజర్ కార్యదర్శిగా పి.రవీందర్ రెడ్డి (షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు), యం.స్వామిరెడ్డి (పంచాయతీరాజ్ ఈ.ఈ.), యం.శ్రీనివాస్ (ల్యాండ్ సర్వే), ముఖ్య సలహాదారులుగా సబావత్ మోతిలాల్ (జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)), నర్సింహాచారి (రోడ్లు-భవనాల శాఖ), న్యాయ సలహాదారులుగా యం. హరనాథ్ (జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్), కె. రాజ్వీరు (జిల్లా యువజన క్రీడా అధికారి), కార్యవర్గ సభ్యులుగా జి.గోపాల్ (జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్), వి.ఉదయ (డి.హెచ్.యస్.ఓ.), వై.గజానంద్ (జిల్లా మార్కెటింగ్ అధికారి)లు ఎన్నికైనట్లు తెలిపారు.

## విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

## వికారాబాద్ జిల్లా బీజేపీ యువ మోర్చా నాయకులు వేణు యాదవ్



ప్రజాగొంతుక,చౌడాపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని వికారాబాద్ జిల్లా బీజేపీ యువ మోర్చా నాయకులు వేణు యాదవ్ డిమాండ్ చేశారు.గురువారం రోజున ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభమైనప్పటికిని విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన లోపం అని ఎద్దేవా చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు, మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడుస్తున్న విద్యాశాఖ కు మంత్రి ని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.విద్యార్థులకు దిశ నిర్దేశం చేయాల్సిన ఆ శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని వెల్లడించారు.రానున్న రోజుల్లో అన్ని పరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రాష్ట్ర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు తక్షణమే మంత్రి నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## శ్రీసీతారామచంద్ర స్వామివారినీదర్శించుకున్న తీన్మార్ మల్లన్న



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టుభద్రుల శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారిగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకొనడానికి విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,పాల్గొన్నారు.

## సఖిని రామచంద్రయ్య కర్మలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని పద్మశ్రీ అవార్డు గ్రహీత సఖిని రామచంద్రయ్య కర్మలకు హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య.వారితో పాటుగా.భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్,ఎస్టీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చలపతి,భద్రాచలం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడాబాల వెంకటేశ్వరరావు,వరుణ్, సాంబశివరావు,తోట మల్ల సుధాకర్,శేషు,రామ్మోహన్ రెడ్డి,సిద్ధి గణేష్ తదితరులు. పాల్గొన్నారు

# పూర్తిస్థాయి న్యాయ విచారణజరిపించాలి



యం గిరి సిపిఐ( యం ఎల్) న్యూడెమోక్రసీ.....

ప్రజాగొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

లి2024,,జూన్ 3న బోనకల్ శ్రీ లక్ష్మి వైన్స్ దగ్గర జరిగిన ఘర్షణలో చనిపోయిన ఉయ్యాల నాగేంద్రబాబు హత్య పైనా పూర్తిస్థాయి న్యాయ విచారణ జరిపించాలి కేసులో వైన్స్ యజమానితోపాటు బినామీ కాంట్రాక్టర్స్ పై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అతను కుటుంబానికి న్యాయం చేయాలి.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు, ఎం గిరి,మాట్లాడుతూ, జూన్ 3న బోనకల్ మండల కేంద్రం శివారులో ఉన్న శ్రీ లక్ష్మి వైన్స్ దగ్గర మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఉయ్యాల నాగేంద్రబాబు హత్య కేసులో లక్ష్మీ వైన్స్ యజమాని దాన్ని నడుపుతున్న బినామీ కాంట్రాక్టర్లపై పోలీసులు కేసు నమోదు చేయాలని అసలు ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి ఎన్ ఎస్ పి సాగర్ కాలువ పక్కన పడిపోవడం సాధ్యమయ్యే పని కాదని కేసును,తప్పుదారి పట్టించే ఉద్దేశంలో భాగంగా వైన్స్ సిండికేట్ యజమాన్యం అక్కడికి తీసుకుపోయి నాగేంద్రబాబుని పడేసిఉంటారనిఅనుమానాలుకలుగుతున్నాయి అమాయకులైన పేదలపై ఏమి జరిగిన చివరికి హత్య జరిగిన అడిగే వారు లేరని ధీమా కావచ్చు, జరిగిన గొడవ హత్యపై పూర్తి వివరాలు కరపత్రం ద్వారా తెలియజేస్తామని ఆయన అన్నారు.అక్కడ గొడవ జరుగుతా ఉంటే కనీసం నివారించకుండా తక్షణమే పోలీసులకు సమాచారం తెలియజేయకుండా నిర్లక్ష్యం వహించడమేకాకుండామనిషిచావుకుకారణమయ్యారుఅందుకే కుటుంబ సభ్యులు ఫిర్యాదుచేయకపోయినాపోలీసులే సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేయాలి,, అసలు ఘర్షణకు మూల కారణం సిండికేట్ యజమాన్యం బాధ్యత వహించాలి చట్టపరంగా షాపులు వచ్చిన వారిని పక్కకు నెట్టి గుడ్ విల్ పేరుతో కొంత ముట్టజెప్పి షాపులు కైవసం చేసుకుని ఇష్టం వచ్చిన రీతిలోవ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజల రక్తమాంసాలనుపీల్చిపిప్పిచేస్తున్నారు,,పర్మిషన్లేకుండా బినామీ కాంట్రాక్టర్ల అవతారంఎత్తి వైన్స్ దగ్గర పెద్దపెద్ద షెడ్లు సినిమా హాలు లాగా సెట్టింగులు సిటింగులు పార్కింగ్ పెట్టి ఒక దర్బార్ లాగా రిటైల్ హోల్ సేల్ కౌంటర్లు పెట్టి బెల్ట్ షాపులు తెరిసి,, నిరంతరాయంగా సప్లై చేయడానికి మనుషులు తినుబండరాలుతింటూ గంటల తరబడి వైన్స్ దగ్గర తాగుతూ వ్యవహారాలు చేస్తూ తాగి తందనాలు ఆడతాఉంటే గొడవలు జరగక ఇంకేం అవుతుందని ప్రశ్నిస్తున్నాం,శ్రీ లక్ష్మీ వైన్స్ లైసెన్స్ రద్దు చేయాలి. నాగేంద్రబాబు మరణానికి కారణం వైన్ షాపుల సిండికేట్లేదే బాధ్యత నాగేంద్రబాబు హత్య కేసులో ముద్దాయిలు అయిన వారితోపాటు ప్రత్యక్ష పరోక్ష కారుకులైన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుంది. మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతున్నాం

ఈ విషయంపై,జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండలంలో జరుగుతున్న ఈ వైన్స్ సిండికేట్ దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నాం,ఈ సమావేశంలో మండల నాయకులు బెజవాడ రోశయ్య పెద్దప్రోలు వెంకటేశ్వర్లు ఎం రామారావు రవి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ ధరలను పెంచే నిర్ణయాన్ని ఆపాలి

## కామ్రేడ్ గోకినపల్లి వెంకటేశ్వర్లు...



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నుండి వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ధరలను పెంచాలని నిర్ణయం తీసుకోవడాన్ని తక్షణమే విరమించుకోవాలని సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రకటనలో డిమాండ్ చేశారు.వ్యవసాయేతర భూముల ధరలను పెంచడం వలన సామాన్య, మధ్యతరగతి, చిరోద్యోగులు భరించలేరని, భారాలు మోపడం సరికాదని ఆయనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు గడిచినాయని 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు రెండువేల ఐదువందలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు నోచుకోలేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకుఉచిత మోటారు బైక్ లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను అమలుకు పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య మానవులు భరించలేని స్థితిలో ఉన్నారన్నారు.ప్రైవేట్ పాఠశాల్లో వసూళ్లు చేస్తున్న అధిక ఫీజులను ప్రభుత్వం అరికట్టాలన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీరాజ్ అధికారులపై హుజురాబాద్ పట్టణానికి చెందిన టేకుల శ్రావణ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి పలు అక్రమ నిర్మాణాలపై జిల్లా మరియు మండల పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఈ విషయమై జిల్లా కలెక్టర్ మరియు ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇట్టి విషయమై పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా ఫిర్యాదు చేసినప్పటికీ గడిచిన నాలుగు నెలలుగా పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప ఎటువంటి ఫలితం లేదని సదురు అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్షం వహిస్తున్న జిల్లా పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారులపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బాధితులు

దళిత బందు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బంధు రెండో విడత సాధన సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాడి కౌశిక్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి నాయకులు మాట్లాడుతూ... దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయడంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాత్సారం చేయడం వల్లే రెండో విడత నిధులు రాలేదని ఆరోపించారు. దళితుల ఓట్ల కోసమే అప్పటి అధికారులతో బలవంతంగా లాంగ్ లీవ్ పెట్టించి దళిత బంధు ను నిలిపివేశాడని అన్నారు. కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి కేసీ క్యాంప్ లోని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపెల్లి ఆకాష్, దసరాపు నాగరాజు, రక్షిత్, బిక్షపతి, అరుణా, సరిత, రీటా తదితరులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి.



ప్రజగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

టిడబ్ల్యూజేఎఫ్ హుజరాబాద్ నియోజకవర్గ కమిటీ

హుజరాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ పిల్లలందరికీ ఫీజులో 100% రాయితీ కల్పించాలని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, మండల విద్యాధికారి కార్యాలయంలో డివోఓ జారీ చేసిన కాపీని ఎంఈఓ ఆఫీస్ లో అందజేశారు. ఈ సందర్భంగా యోహన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వగా జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు 100% మానవతా దృక్పథంతో ఫీజు రాయితీ కల్పించాలని డి ఈ ఓ సర్కులర్ జారీ చేశారు.ప్రైవేటు విద్యాసంస్థలు చదువుతున్న జర్నలిస్టు పిల్లలను మానవతా దృక్పథంతో ఫీజు తీసుకోకుండా విద్యానందించాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు వివిధ డివిజన్లో మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాల ఎంఈఓ లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, జర్నలిస్టులో పిల్లలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ తో పాటు ఉపాధ్యక్షుడు ఏబుషి సంపత్ సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, రవికృష్ణ రచ్చ, పెద్ది సంతోష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయపట్నం నందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కస్తూరిబాయి పదవీ విరమణ సందర్భంగా స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి నాగూర్ వలీ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కస్తూరిబాయి సేవలను కొనియాడారు. చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అంతరాలు తొలగిపోతాయని, ప్రభుత్వ బడులను కాపోడుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అంతరాలు లేని విద్య అందరికీ అందించాలని కోరారు. విద్య ర్యాంకుల కోసం కాదని మంచి సమాజాన్ని నిర్మించడానికని తెలియజేశారు. అందరూ ఒక దగ్గర చదువుకోవాలని, చదువులో అంతరాలు పోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలని సూచించారు. కస్తూరిబాయి 35 సంవత్సరాల పాటు అనేక వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని వీరిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడులలో కెజి తరగతులు ప్రారంభించాలి. సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని, మిగిలిన ఖాళీలకు పదోన్నతులు నిర్వహించాలని , పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని , జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు, వల్లంకొండ.రాంబాబు, ఆంజనేయులు, వీరబాబు, నాగేశ్వరరావు మీరాఖాన్ సాంబయ్య రమాదేవి అరుణ యంఇఓ ప్రభాకర్ వినోదరావు వీరయ్య, నాగరాజు కోటేశ్వరరావు ప్రీతం రామకృష్ణ పొన్నం.వెంకటేశ్వరరావు శీలం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణవైద్యులపై జరుగుతున్నదాడులను ఖండించండి



మేకల రమేష్ పిలుపు.....

ఎర్రుపాలెం మండలం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి ఆధ్వర్యంలోమండలసమావేశంనిర్వహించ దంజరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల పై జరుగుతున్న దాడులను నిర సిస్తూ పలువురు వక్తలు మాట్లాడారు. గ్రామీణ వైద్యులపైజరుగుతున్నదాడులను సామాజిక ఉద్యమకారులుప్రజాస్వామ్యవాదులు వివిధ రాజకీయపార్టీల నాయకులు ఖండించాలని మేకలరమేష్‌డిమాండ్‌చేశారు. ఈసమావేశానికిముఖ్యఅతిథిగాగ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి కొండలరావ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు జిల్లా జాయింట్ సెక్రెటరీఎస్ రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శిముజేఎర్రుపాలెంమండలకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ మరియు మండలంలో ఉన్న అన్ని గ్రామాల గ్రామీణ వైద్యులందరు పాల్గొన్నారు.

# వృద్ధులకు శివన్న హస్తంగా చేతి కర్రలు అందజేత



వృద్ధులకు చేయూత నందించిన కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో 150 మంది వృద్ధులకు చేతి కర్రలను ఇచ్చి వారి నడకకు చేయూతగా కోడూరు శివకుమార్ గౌడ్ నిలిచారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ వృద్ధాప్యంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులమైన మాకు చేతి కర్రలను ఇచ్చి వారికి సాయం అందించి నందుకు గాను శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, తాటికొండ నరసింహ చారి ,బడకోలు శ్రీనివాస్ రెడ్డి, భద్రయ్య ,శ్రీకాంత్ ,తేలు శ్రీనివాస్, అంబాల క్రాంతి కుమార్ ,పసుల కమలాకర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి..




## సిపిఎం డిమాండ్

వలిగొండ జూన్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్ కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు,స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం.పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి వరకు నిర్మించిన డబల్ రోడ్డు నిర్మాణం లో భాగంగా వలిగొండ అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ ముగింపులో ఎలాంటి హెచ్చరికల బోర్డు మరియు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇటీవల ఒక టాటా ఏసీ బండి డివైడర్ పైకి ఎక్కిన పరిస్థితి ఉందన్నారు పాఠశాల ఉండటంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని స్పీడ్ గా వచ్చే వాహనాల వల్ల ప్రమాదం ఉందని వెంటనే రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్, మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డివైడర్ ముగింపులో హెచ్చరిక బోర్డును మరియు పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# ఓదెలలో సందర్శించిన గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్






ప్రజాగొంతుకఓదెల

పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కనగర్తి ఓదెల గ్రామం లో సేర్ప్ మహిళాసంఘాల ద్వారా నిర్వహించబడుతున్న మహిళా శక్తి సెంటర్ ను సందర్శించి మహిళా ట్రైలర్స్ కు తగు సలహాలు సూచనలు చేసినారు అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లో ఓదెల జిల్లా పరిషత్ స్కూల్ ను సందర్శించి,పనులను పరిశీలించడం జరిగింది మహిళా శక్తి సెంటర్స్ ద్వారా పంపిణీ చెయ్యబడిన యునిఫామ్స్ గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.అలాగే నాంసానిపల్లి గ్రామానికి మహిళా శక్తి కింద మంజూరైన మీసేవ కేంద్రానికి బిల్డింగ్ పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ తిరుపతి, ఏఈ పీఆర్ సమ్మిరెడ్డీ ఏపీయం లతా మంగేశ్వారీ సీసీ లు మారేళ్ల శ్రీనివాస్,కొమురయ్య,విజయ, ఈసి శ్వేత, టిఏ జనార్ధన్ మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు...

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :



కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి గురువారం కరీంనగర్ జిల్లా కోర్టు లోని బార్ అసోసియేషన్ హాల్ లో కొత్త ప్రకాశ్ జన్మ దిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువ తో సన్మానించారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్, మాతంగి రవీందర్, సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజాల విజయ్ భాస్కర్, లింగంపెల్లి నాగరాజ్, తొటపెల్లి హరి ప్రసాద్,వాల మహేందర్ రావు డి.వి.రమణ, యం. కిషన్ రావు, ముని వేణు గోపాల్, కొత్తకొండ పర్శారాం, గిన్నె సతీష్, రవీందర్ , బొజ్జ స్వామి, పర్శయ్య ,తదితరులు పాల్గొని కొత్త ప్రకాశ్ కు జన్మ దిన శుభాకాక్షలు తెలిపారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది




ఎమ్మెల్యే కేపీ వివేకానంద

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సారెగూడెంలోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ బోనాల పండుగ జాతరలో ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్,బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం, వీరాస్వామి, నాగార్జున, రామ్ బాబు,పాక్స్ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మచ్చేందర్, అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ





జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :

సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న గ్రంథాలయం, భోజనశాల గదులు, కలెక్టరేట్ రికార్డు గది, పోస్ట్ ఆఫీస్, ఎన్.ఐ.సి, క్రచ్ సెంటర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలను, రికార్డు రూములను కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతి ప్రభుత్వ ఉత్తర్వు కాపీ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. భోజనశాల గదులు, గ్రంథాలయంలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని అన్నారు. సెక్షన్ అధికారుల క్యాబిన్ వద్ద ఉద్యోగి పేరు, హోదాతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ



ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు

ప్రజాగొంతుక,చౌడాపూర్: వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున చౌడాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాములు ఉద్యోగ విరమణ అభినందన సభ ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,అధికారులు,నాయకులు మాట్లాడుతూ బి.రాములు ఉద్యోగ విరమణ చెందుతున్నందున ఆయన చేసిన సేవలను గుర్తుచేస్తూ,పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమ అనురాగాలు,శ్రద్ధను వివరిస్తూ పిల్లలకు అయన నేర్పిన చదువులను,క్రమశిక్షణ ను అభినందిస్తూ పిల్లల జీవితాల్లో ఆయన ఒక మార్గనిర్దేశిగా ఉంటారని వర్ణించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,నాయకులు అధికారులు ఆధ్వర్యంలో పదవి విరమణ పొందుతున్న బి. రాములు ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,ఎంపీపీ సత్యమ్మ,ఎంఈఓ హబీబ్ అహ్మద్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్,పరిగి ఎంఈఓ హరిచంద్ర,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,చౌడాపూర్ జిహెచ్ఎం భాగ్యవతి,మరికల్ జిహెచ్ఎం సర్వమంగళ,మరికల్ గ్రామ పెద్దలు నరసింహారెడ్డి,పాండురంగయ్య,సత్య కుమార్,శివకుమార్ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అంగన్వాడీ విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ పంపిణీకి ఏర్పాట్లు...



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
అంగన్వాడీ పిల్లలకు గ్రే కలర్, రెడ్ కలర్ ఏక రూప దుస్తులు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

అంగన్వాడి కేంద్రాలలో ఉన్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారుస్తు మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రీ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతి అంగన్వాడి పిల్లలకు రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ పిల్లలకు గ్రే కలర్, రెడ్ కలర్ లో ఏక రూప దుస్తులను ప్రభుత్వం డిజైన్ చేసిందని, పెద్దపల్లి జిల్లాకు ముందుగా గ్రే కలర్ యూనిఫామ్ బట్ట చేరిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 278 అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని, వీటిలో 3547 మంది బాలురు, 3263 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.

## పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి..







వార్డుల్లో మౌళిక వసతులు మెరుగుపరుస్తా..
రూ. 22కోట్ల అమృత్ పనులకు టెండర్లు..
30 కోట్ల పైచిలుకు నిధులతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి..
సమస్యలుంటే నేరుగా సంప్రదించాలి..
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం 6,7 వార్డుల్లో గురువారం ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం మొదలు కావడంతో పట్టణంలో డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యలపై అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 7వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికీ తీసుకువెళ్ళారు. వార్డులో ఉన్న సమస్యలను తొందరలోనే పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. రానున్న వారం, పదిహేను రోజుల్లో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్, ఏఈ, విద్యుత్ అధికారులు కలిసి కట్టుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. దాదాపు రూ. 30 కోట్ల పైచిలుకు నిధులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల కోసం జూన్ నుండి జులై మొదటి వారంలో టెండర్లను పిలిచి ఆగస్టు మొదటి వారంలోనే పనులు మొదలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గత పాలకుల చేతిలో పెద్దపల్లి పట్టణం అతలాకుతలం అయ్యిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎఈ, ప్రభుత్వ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా...

బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి
ప్రజా గొంతుక ఓదెల :



ఓదెల తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం నుండి పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి సాహిత్యంలో 22 ఏళ్ల నుండి పలు సంస్థల ద్వారా ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు. రివార్డులు అందుకున్న రవీంద్ర చారిని ని జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగిందని. తెలుగు వెలుగు సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్ ప్రకటనలో తెలిపినారు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ లో నాకు ఉన్నత స్థానం కల్పించినందుకు రాజ్ కుమార్ కు రవీంద్రా చారి ధన్యవాదాలు తెలిపినారు.

## ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

/బుగ్గ రాములు ఆర్టీఐ రక్షక్ టిమ్ సభ్యులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల ఆర్టీఐ రక్షక్ సభ్యులు జిన్నమోనీ బుగ్గ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వంద రోజులలో చేస్తానన్న ఆరు గ్యారంటీ లను తక్షణమే అమలు చేయాలని,కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారికి చేయూత పెన్షన్లు ఎప్పటినుండి ఇస్తారని తెలంగాణ రాష్ట్ర వృద్ధులు వికలాంగులు వితంతుల ఆవేదన చెందుతున్నారనీ అన్నారు..చాల బీద, పేద ప్రజలు ఆసర పెన్షన్ ల కొరకు ఎదురు చూస్తున్నారు.ఈ యొక్క ఆసర పెన్షన్ లను తొందదరగా అమలు చేయాలని ఆయన కోరారు.ఇండ్లు లేని పేద వారికి ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.

## 36 లీటర్ల నాటు సారా రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ చెరువు ముందు తండాలో ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, మరియు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలన లో భాగంగా తెల్లవారు జామున మండలం లోని చెరువు ముందు తండా, కున్సోతు తండా లో ఎక్సైజ్ మరియు పోలీసు అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు ఈ దాడులలో 36 లీటర్ల నాటు సారా మరియు 2 ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు అదేవిధంగా నాటుసారా తయారీ కొరకు నానబెట్టిన 1200 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ లు నరేష్ రెడ్డి, రమేష్ చందర్, నాగయ్య మరియు నెక్కొండ %వా×% మహేందర్, ఎక్సైజ్ %వా×% శిరీష మరియు సిబ్బంది పాల్గొన్నారు



## అంతరించిపోతున్న పౌరాణిక పద్య నాటకాలను "ప్రభుత్వం ఆదుకోవాలి"



పట్టణాల్లో గ్రామాల్లో ప్రాచీన కళాకారులతో ప్రదర్శనలు ఇప్పించి చెడు అలవాట్లకు ఆకర్షితులయ్యే యువతకు అవగాహన కల్పించాలి.
నంది అవార్డు గ్రహీత దామెర విజయకుమార్ అలియాస్ కృష్ణ
వరంగల్, జూన్ 27 (ప్రజా గొంతుక):

మన భారత దేశంలో ప్రాచీన కాలము నుండి పౌరాణిక పద్య నాటకాలు, వీధి నాటకాలు, జానపద కళలు కోలాటం తప్పడ గుళ్ళు లాంటి ఎన్నో రకాల కళలకు, కళాకారులకు నిలయం అయినప్పటికీ కాల క్రమేణ విదేశీ విష సంస్కృతి పాశ్చాత్య సంస్కృతి సంప్రదాయాలను టీవీల ద్వారా రేడియోలు యూట్యూబ్ ద్వారా సెల్ ఫోన్ల ద్వారా రకరకాల ప్రచార సాధనాల ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను చిన్నాభిన్నం చేసి మన కళలలను మనకు దూరం చేస్తున్నారు. ముఖ్యంగా మన తెలంగాణ పల్లెల్లో ప్రాచీన కాలం నుండి మనుగడలో ఉన్న చిందు యక్షగానం, మంద హెచ్చులు, కాకి పడుగు, గౌడశెట్టి బాల సంతులు మాష్టి వాళ్లు, పగటివేషగాళ్లు, వీధి భాగవతులు మొదలగు అనేక రకాల కళలు వాడుకలో ఉండేవి. రాను రాను అలాంటి కలలు సాంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతూ.. వస్తున్నాయి. ఆ రోజుల్లో యువత కొంత వరకు నిరక్షరాస్యత ఉన్నప్పటికీ చెడు అలవాట్లకు దూరంగా పెద్దలపట్ల గౌరవ మర్యాదలతో ఉండేవారు. వరకట్న దురాచరాలు మహిళలపై అత్యచారాలు దోపిడి వ్యవస్థ లేకుండా ప్రజలంత కలసిమెలిసి జీవించెవారు. కానీ నేటి యువత మాత్రము క్లబ్బులు పబ్బులు అంటూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడి సెల్ ఫోన్లకు అతుక్కుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఆనాటి కళారూపాల ద్వారా వీధి నాటకాలు పౌరాణిక పద్య నాటకాలు పాటల ద్వారా ప్రాచీన కళలను గుర్తించి అట్టి కళారూపాలను ఆదుకొని నేటి యువతను చైతన్య పరిచే విధంగా కళారూపాలను తయారు చేయించాలని మరియు పాఠ్య అంశములలో ప్రాచీన కళలకు సంబంధించిన అంశాలను చేర్పించి ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చూడాలని పట్టణాల్లో గ్రామాల్లో ప్రాచీన కళాకారులతో చైతన్య పరిచే ప్రదర్శనలు ఇప్పించి యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచే విధంగా చూడాలని ముఖ్యంగా కళాకారులను ఆర్థికంగా ప్రభుత్వాలు ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రాచీన కళారూపాలు కాపాడాలంటే కవులు మేధావులు విద్యావంతులు ప్రజాస్వామికవాదులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటును అందించవలసిన అవసరం ఉందని అన్నారు.

## పరీక్ష పత్రాల లీక్ లను నిరసిస్తూ ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ధర్నా.

జంతర్ మంతర్ ధర్నాలో.పాల్గొన్న కాంగ్రెస్.ఎంపీ.గడ్డం వంశీ కృష్ణా
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు.పేపర్ లీక్ లపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చెయ్యాలి. అని.బీజేపీ ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది.నెట్ పరీక్ష రద్దు చేసిన కేంద్రప్రభుత్వం, నీట్ పరీక్షను ఎందుకు రద్దు చెయ్యట్లేదో చెప్పాలి.పరీక్షల నిర్వహణలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.పేపర్ లీక్ లు 20 మంది.బీజేపీ ఎంపీల కుటుంబ సభ్యుల కోసం చేశారు.వారి పేర్లు బయటకురాకుండా చేసేందుకే నీట్ రద్దు చేయడం లేదు.విద్యార్థులకు న్యాయం చేసేంతవరకు పోరాటం చేస్తాం.పార్లమెంట్ లో నీట్ ఇష్యూ ను లేవనెత్తుతాం.పేపర్ లీక్ ల వెనుక ఎవరు ఉన్న కఠినంగా శిక్షించాలి– కాంగ్రెస్ ఎంపీలు. చమల కిరణ్ కుమార్ రెడ్డి జై వీర రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## వాటర్ వర్క్స్ జీఎం శ్రీధర్ రెడ్డి పదవీ విరమణ



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ నందు గల వాటర్ వర్క్స్ కార్యాలయంలో నిర్వహించిన జిఎం శ్రీధర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పదని నిత్యం ప్రజలకు సేవ చేయాలనే మీలాంటి ఉద్యోగి పదవీ విరమణ పొందడం కొంత బాధాకరమైన కుత్బుల్లాపూర్ లో మంచినీటి సమస్య పరిష్కారానికి మీరు చేసిన సేవలు మరువలేవన్నారు.ఈ కార్యక్రమంలో 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జలమండలి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీలోని గిరిజనేతర పేదల,వలస ఆదివాసుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వారికి కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులతో పాటు గిరిజనేతర పేదలు కూడా దశాబ్దాలుగా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారని, 20 కుంటల నుండి మూడు ఎకరాల వరకు భూములను సాగు చేసుకుంటూ, వాటిపై ఆధారపడి వారి కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, గతంలో అట్టి భూములకు ప్రభుత్వం భూమిశిస్తులు కట్టించుకునేదని, రెవెన్యూ రికార్డులలో కూడా వారి భూమి ఉండేదని, వారికి పహాని నకలు కూడా ఇచ్చేవారని, దానితో సహకార సంఘాలలో పంట రుణాలు కూడా తీసుకునే వారని, దాంతో వారి భూములకు కొంత భద్రతగా ఉండి ప్రశాంతంగా జీవించేవారని అన్నారు. ప్రభుత్వం వారికి భూమిశిస్థులు రద్దు చేయడం వలన వారి భూములకు ఎలాంటి ఆధారం లేక ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వారి భూములకు భూమిశిస్తులు కట్టించుకొని వారి భూములకు భరోసా కల్పించాలన్నారు. పట్టాలు రాని గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వలస ఆదివాసీల పోడు భూములకు కూడా పట్టాలు ఇవ్వాలని, కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



## బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనాని ప్రారంభం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మల్లంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటల్ ఫీల్డ్ స్పోర్ట్స్ ఏరీనానీ గురువుగారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ధైనందిక జీవితంలో క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొదిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదస్ వెంకటేష్, 130 డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, రంజిత్, భరత్, సాయి, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల ధరలు తగ్గించడంతో.. పాడి రైతులు ఆగ్రహం



కోహెడ జూన్.27 (ప్రజా గొంతుక):–

కరీంనగర్ పాల ఉత్పత్తి సంస్థ వారు భారీగా పాల ధరలు తగ్గించడంతో.. పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలలల్లో 7 రూ. వరకు తగ్గడంతో.. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని పాల కేంద్రంలో.. సూపర్ వైజర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న కుమార్ లను బంధించి, గురువారం నిరసన తెలిపారు. ఓ వైపు పశువుల దానా ధరలు, అలాగే పాల పాకెట్ లు, పెరుగు వివిధ పాల వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్న... పాల ధరలు తగ్గించి పాడి రైతులకు నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ, ముల్కనూర్ పాల ఉత్పత్తి సంస్థ వారు పాడి రైతులకు మేలు చేస్తుంటే, ఎండనక, వాననక కష్ట నష్టాలను ఓర్చుకొని పశువులకు సేవ చేసి పాలను ఉత్పత్తి చేస్తున్న రైతులను.. కరీంనగర్ డైరీ వారు నిలువు దోపిడీ చేస్తున్నట్లు తెలిపారు.

## అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ శ్రీహరి రవీంద్రనాథ్ పదవి విరమణ



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ శ్రీహరి రవీంద్రనాథ్ పదవి విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై శ్రీహరి రవీంద్రనాథ్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ రవీంద్రనాథ్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ పురస్కారం లభించడమే కాకుండా గణిత శాస్త్రంలోనూ ప్రమోషన్ పొందారని ఘట్కేసర్ బాలికల పాఠశాలలో మంచి అభ్యున్నతిని కల్పించి బాలికల విద్యాభివృద్ధిలో తోడ్పడ్డారని నియోజకవర్గంలోని బహదూర్ పల్లి పాఠశాలలో 10 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందుతున్నందుకు ఎంతగానో ఆనందంగా ఉందని తెలిపారు. పదవి విరమణ అనేది వయసుకు మాత్రమేనని బాలికల విద్యా అభ్యున్నతి కోసం కృషిచేయాలని మీ సంకల్పానికి కాదన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు మైసికారి సునీత వెంకటేష్, సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, శ్యామ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ కొరత తీర్చాలి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పానగల్ లో సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సర్వే ఉద్దేశించి ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ ఈ హాస్పిటల్ లో ఇన్ పేషెంట్ సౌకర్యం కల్పించి సాధారణ ప్రసవాలు కల్పించాలని కోరుతూ స్టాఫ్ కొరత పెంచాలని 15 వార్డుల నుంచి పేషెంట్లు ఇక్కడికి రావడం జరుగుతుంది. ఇప్పుడు మందులు సరిపోతున్నాయి సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు పిల్లలు ఎంతోమంది ప్రెగ్నెన్సీ మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు ఇక్కడే డెలివరీ సౌకర్యం కల్పించాలని ప్రెగ్నెన్సీ మహిళలు కోరుతున్నారు దురాబారం తగ్గుతదని భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంకా కొంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ హాస్పిటల్ మెయిన్ గేటు ముందు వర్షం వచ్చినప్పుడు మొత్తం నీళ్లు లోపలికి రావడం వల్ల పేషెంట్ కి చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఈ కొరత తీర్చాలని హాస్పిటల్ సిబ్బంది మాతో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుకన్య, ఎల్లమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి ఫ్లైఓవర్ పనులను త్వరితగతినపూర్తి చేయాలి



ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపల్, విద్యుత్ అధికారులతో కొంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బాచుపల్లి ఫ్లైఓవర్, బాచుపల్లి – బౌరంపేట్, బహదూర్ పల్లి – కొంపల్లి రోడ్డు విస్తరణ పనులపై హెచ్ఎండిఏ, వాటర్ వర్క్స్, అటవీ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 3.97 కోట్ల రూపాయలతో శంకుస్థాపన జరిగి నేటికీ పూర్తి కానీ బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా బాచుపల్లి నుంచి మల్లంపేట వరకు 1.64 కోట్ల రూపాయలతో 1.20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులను, మల్లంపేట్ నుంచి బౌరంపేట వరకు 2.07 కోట్ల రూపాయలతో సుమారు 4.80 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు, గండి మైసమ్మ నుంచి బహదూర్ పల్లి వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల్లో ట్రాన్స్ఫార్మర్ల షిఫ్టింగ్, కరెంటు పోల్ షిఫ్టింగ్ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దీంతోపాటు మియాపూర్ నుంచి గండి మైసమ్మ వరకు కల 13.3 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా 1.50 కిలోమీటర్లు, కొంపల్లి – బహదూర్ పల్లి 7 కిలోమీటర్ల మార్గంలో సుమారు 5.74 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు వేస్తున్న పనుల్లో గల 2.8 కిలోమీటర్ల అటవీ శాఖ భూములకు అనుమతి తీసుకోని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో మతిన్, హెచ్ఎండిఏ అధికారులు యూసుఫ్ హుస్సేన్, అప్పారావు, హరికృష్ణ, వేణుగోపాలరావు, రమేష్ బాబు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
శుక్రవారం 28 జూన్2024

## ఆర్థిక అసమానతలు తొలగాలంటే భూమి పంపిణీ జరగాల్సిందే.

పాలడుగు నాగార్జున కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.
ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా//




సమాజంలో అట్టడుగు పేదల అభివృద్ధి జరిగి అసమానతలు తొలగిపోవాలంటే ప్రతి కుటుంబానికి భూమి పంపిణీ జరగాల్సిందేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు ఈరోజు ఎంబీఎన్ ట్రస్టు భవనంలో రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు జరిగినవి మతం మతోన్మాదం ప్రభావాలు పరిష్కారాలు అనే పాఠాన్ని పిట్టల రవి గారు బోధించారు. తదుపరి జరిగిన కెవిపిఎస్ జిల్లా సమావేశంలో పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో కేటాయింపులు చేసి దళిత గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిన అవసరము ఎంతో ఉందని అన్నారు నేడు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పామ్వాజుల పేరు వేలాది ఎకరాల భూమి అభివృద్ధికి నోచుకోకుండా హద్దులు పెట్టి నిరూపియోగంగా మారిందని ఉత్పత్తి లెక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదల అభివృద్ధి జరగాలంటే భూమి పంపిణీ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు నేడు కులం పేరా మతం పేరా అసమానతలు సృష్టిస్తున్న రాజకీయ పార్టీలను ఒంటరి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. కుల మతాలకతీతంగా దేశ సమైక్యత సమగ్రతల కోసం పనిచేసే వారిని ప్రజలు స్వీకరిస్తారని అన్నారు.నల్గొండ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై 5వ తేది నుండి 10 వరకు సమగ్ర సర్వేల నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు ఒక నాలుగు సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తులతో ఆటలాడుతూ కనీసం బీటెక్ విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని దళిత గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే నిదులు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బంచరాయి పోరంబోకు పడవు భూములను ఇండ్ల స్థలాల కేటాయించాలని పోరాటం చేయనున్నట్లు తెలిపారు. దళితులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు నిత్య కృత్యమైనాయని పోలీసుల కఠినంగా వ్యవహరించాలని తెలియజేశారు కొన్ని ఘటనలలో పోలీసుల పాత్ర నిర్లక్ష్యంగా పక్షపాతంగా ఉందని పేదలు దళితులకు న్యాయం చేసే విధంగా లేదని పోలీసుల వైఖరిలో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందని కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం భావిస్తున్నది జిల్లా యంత్రాంగానికి గుర్తు చేస్తున్నాము భవిష్యత్తులో పోలీసుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపారు. రెండు రోజుల క్లాసులు విజయవంతం అయ్యాయని ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు ,కోడి రెక్క రాధిక ,జిల్లా సహాయ కార్యదర్శిలు బొట్టు శివకుమార్, గాదే నరసింహ, దైద శ్రీను, బొల్లు రవీందర్, ఒంటెపాక కృష్ణ, పెరిగే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, దేవయ్య దూరపల్లి మల్లయ్య బొడ్డు బాబురావు దండు రవి వంగూరి వెంకటేష్ బొల్లంపల్లి రవి శ్రీకర్ మంజుల సుకన్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్ కి ప్రీస్కూల్ శిక్షణ కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//హాలియా





నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల ప్రాజెక్ట్ పరిధిలో ఈరోజు అంగన్వాడి టీచర్స్ 3వ రోజు శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ గంధం పద్మావతి అధ్యక్షతన శిక్షణ నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ రామకృష్ణ టీచర్స్ ను ఉద్దేశించి ఫీల్డ్ లెవెల్ లో అంగన్వాడి సెంటర్ కు వచ్చే ప్రతి గర్భిణీ నార్మల్ డెలివరీ కి ఎలా సిద్ధం చేయాలని వారికి ఏమేమి సలహాలు ఇవ్వాలి నార్మల్ డెలివరీ వలన 15 సంవత్సరాల అదనపు జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చని అలాగే పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి సమతుల ఆహారాలు తీసుకోవడం వల్ల నివారించగలుగుతారనీ తల్లులని బాగా ప్రోత్సహించాలని టీచర్స్ కు సలహాలు ఇవ్వడం జరిగింది డైరెక్టరేట్ వారి యొక్క ఆదే శానుసరం, నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అంగన్వాడీ టీచర్ లకు ప్రీస్కూల్ విద్యా బోధన పై శిక్షణా కార్యక్రమాలను, ప్రాజెక్ట్ లోని 36 మంది టీచర్స్ ని ఒక బ్యాచ్ చొప్పున, మొత్తం 8 బ్యాచ్ లను ఏర్పాటు చేసుకొని, ప్రతి బ్యాచ్ కి మూడు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో భాగంగా మొదటి బ్యాచ్ కి 25/06/2024 నుండి 26/06/2024 వరకు మిర్యాలగూడ సీడీపీఓ మమత, మరియు సూపర్వైజర్ నజిమా, మాస్టర్ ట్రైనర్లుగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో నూతన ప్రాథమిక కరికులం పైన, జాతీయ నూతన విద్యా విధానం గురించి అంగన్వాడీ టీచర్స్ కి వివరించడం జరిగింది.మరియు 3 వరోజు కార్యక్రమం లో భాగంగా. 1.పూర్వ గణిత భావన2.మంచి అలవాట్లు 3.కథలు, పాటలు, ఆటలు 4. సృజనాత్మకత 5. శాస్త్రీయ పరిజ్ఞానం.. పైన ఈరోజు శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు సూపర్వైజర్స్ రమాదేవి,సరిత,సైదా బేగం,నాగమణి,వెంకాయమ్మ,యాదమ్మ,విజయలక్ష్మి,రాజేశ్వరికవిత,బిసి(పోషన్ అభియాన్ )మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో యువజన కాంగ్రెస్ నిరసన






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నీట్ పేపర్ లీక్ ఘటనపై భారత యువజన కాంగ్రెస్ గురువారం దేశ రాజధానిలో నిరసన చేపట్టింది. దీనిలో భాగంగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బేబీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, పిలుపుమేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాలతో అచ్చంపేట నియోజకవర్గం చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెర్చ్ చైర్మన్ వి.చత్రు నాయక్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము పాల్గొని ప్రభుత్వానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెర్చ్ చైర్మన్ వి.చత్రు నాయక్ మాట్లాడుతూ దేశంలో పేపర్ లీకేజీలు, పరీక్షల్లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంతో విఫలం అయ్యారని పేర్కొంటూ కేంద్రంపై విమర్శలు చేశారు. విద్యవ్యవస్థ పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అశాంతి నెలకొంది, పేపర్ లీక్ ఘటనతో బాధపడుతున్న విద్యార్థుల గొంతుకగా వేలాది మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీ వీధుల్లోకి వచ్చారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెర్చ్ చైర్మన్ వి.చత్రు నాయక్ అన్నారు. కాంగ్రెస్ జెండాలు పట్టుకుని వందలాది మంది కార్యకర్తలు నిరసన తెలుపుతున్న ఫొటోలను ఇండియన్ యూత్ కాంగ్రెస్ తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానీ కల్పిస్తామని చెప్పి మోసం చేశారని అయన అన్నారు. నీట్,నెట్ పేపర్ లీక్ చాలా దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించి,ప్రధాని పదవికి చేతగాని తనంగా భావించి రాజీనామా చేయాలని ఆయన అన్నారు. నీట్,నెట్ పేపర్ లీక్ నిందితులను కఠినంగా శిక్షించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్ డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొణిదెల రాము మాట్లాడుతూ పేపర్ లీక్‌లు, అక్రమాల ఆరోపణలతో విద్యార్థులు, తల్లితండ్రులు తీవ్రంగా కలత చెందుతున్నారని యూత్ కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలు, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్య మల్లయ్య, నాయకులు నరసింహ నాయక్, జానకి రామ్ నాయక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## “పి.వి” జయంతోత్సవ వేడుకలలో పాల్గొననున్న మంత్రి పొన్నం

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి



“భారతరత్న” ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు 103వ జయంతి సందర్భంగా నేడు పి.వి స్వగ్రామం వంగరలో జరిగే జయంతోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.నేడు ఉ.11 పి.వి.స్వస్థలం వంగర గ్రామంలోవంగర రత్నగిరి కూడలి వద్ద పి.వి.విగ్రహానకి పుష్పాంజలి చేస్తారు.అనంతరం పీవీ స్వగృహంలో జరిగే జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పివీ తనయుడు ప్రభాకర్ రావు,పీవీ మదన్ హన్,స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు,పాల్గొననున్నారు.

## ఎస్సీ వసతి గృహాలకు సంబంధించి టెండర్లు ఖరారు...



అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఎస్సీ వసతిగృహాలకు సంబంధించి టెండర్లు ఖరారు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఎస్సీ వసతి గృహాలకు సంబంధించి పలు అంశాలపై దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. పెద్దపెల్లి జిల్లాకు సంబంధించి ఎస్సీ వసతి గృహాలకు ఫుడ్ ప్రోవిజన్స్, కోడి గుడ్డు, చికెన్, పండ్లు, కూరగాయలు, స్వీపింగ్ శానిటేషన్, క్యాటరింగ్, డే అండ్ నైట్ వాచ్ మెన్ కు సంబంధించిన టెండర్లను అదనపు కలెక్టర్ టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేసి ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. నాగ్రైలేశ్వర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహమ్మద్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన శర్మ , టెండర్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ అమ్ముతున్న పై చర్యలు తీసుకోవాలి

ఎం ఆర్ పిఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ
ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//







నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరులోని పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ ను అమ్ముతున్నట్లు గుర్తించిన వినియోగదారులు గురువారం బంకుమందు నిరసన వ్యక్తం చేశారు. శోభన్ అనే యువకుడు బైక్ లో పెట్రోల్ కొట్టించుకొని వెళ్లగా.. కొద్దిదురంలో బండి ఆగిపోవడంతో గమనించిన యువకుడు మెకానిక్ వద్దకు తీసుకెళ్లడంతో పెట్రోల్లో నీళు కలిసినట్టు గుర్తించారు. నీళ్లు కలిసిన పెట్రోల్ను తీసుకొని బంకు దగ్గర చేరుకొని యువకుడు అరవడంతో అక్కడికి చేరుకున్న మరి కొంతమంది పరిశీలించి గతంలో తమ కూడా ఇటువంటి అనుభవం ఎదురయిందని నిరసనకు దిగారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ.. ఈ బంకులో పెట్రోల్ కొట్టించుకున్న అందరూ ఇబ్బందులు పడ్డారని ఆయన ఆరోపించారు. కల్తీ పెట్రోల్, డీజిల్ తో వాహనాలు కొద్ది కాలానికి చెడిపోతున్నాయని ఆయన అన్నారు. పెట్రోల్ బంకు యజమానులు అక్రమ సంపాదనకు పాల్పడి కల్తీలు చేస్తున్నారని, దీంతో సామాన్యులు వాహనాలు చెడిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం లేదని, నిబంధనలు తుంగలో తొక్కిఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, క్వాలిటీ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని వారన్నారు. అధికారులు మామూల మత్తులకు అలవాటు పడి పెట్రోల్ బంకులపై పర్యవేక్షణ లేక బంకు యజమానుల అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, దీనివల్ల వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వారన్నారు. కల్తీ పెట్రోల్ అమ్ముతున్న బంకును సీజ్ చేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి, వినియోగదారులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు. ఈ విషయాన్ని ఆందోళనకారులు స్థానిక తాసిల్దార్ కు సమాచారం ఇవ్వడంతో, తాహసిల్దార్ కృష్ణయ్య బంకు యజమాని ని పిలిపించి తీవ్రంగా హెచ్చరించినట్లు వారి తెలిపారు కార్యక్రమంలో చిలుముల రాములు చిత్రం శ్రీను బొజ్జ యేసు వింజమూరు శోభన్, గన్నపాక విజయ్ కందుల చంటి. బొజ్జ శేఖర్ చిలుముల,నాని, దైద శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, దోరేపల్లి శ్రీను. కుమార్, వెంకన్న, నిరసనమెట్ల కృష్ణ కుమార్, దర్శనం కోటి. తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు జిల్లా అధికారులను సస్పెండ్ చేసిన...

జిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :



పెద్దపెల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా పనిచేస్తున్న కే.రవి శంకర్, జిల్లా ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న ఎం. సురేష్ బాబు లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,జిల్లా భూగర్భ జల అధికారి, జిల్లా ఆడిట్ అధికారులు ముందస్తు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్, సంబంధిత కార్యాలయాల హాజరు రిజిస్టార్లను పరిశీలిస్తే గత 10 రోజులుగా ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు, విధుల నిర్వహణ పట్ల జిల్లా అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా సదరు కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది కూడా కార్యాలయాల వేళల్లో అందుబాటులో ఉండకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో సంచరించడం కలెక్టర్ గమనించారు. గతంలో వార్తా పత్రికలలో సంబంధిత శాఖలకు సంబంధించి వచ్చిన ప్రతికూల వార్తలు పరిశీలించి విధి నిర్వహణ మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని కలెక్టర్ నిర్ణయించారు. అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఉమాదేవికి జిల్లా భూగర్భ జిల్లా అధికారి ఛార్జ్ అప్పగించాలని, అదే విధంగా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.రవి బాబుకు జిల్లా ఆడిట్ అధికారి ఛార్జ్ అప్పజెప్పాలని ఆదేశించారు.సంబంధిత జిల్లా అధికారులపై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పజాగొంతుక న్యూస్// భీమదేవరపల్లి

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం మాణిక్యా పూర్ గ్రామానికి చెందిన ఓల్లాల మహేందర్ గౌడ్ భార్య జ్యోతి మధ్య కుటుంబ కలహాల కారణంగా భార్య జ్యోతి పుట్టింటికి వెళ్లిపోయింది.గత మూడు నెలలుగా భార్య కాపురానికి రాకపోవడంతో మహేందర్ మద్యానికి బానిస అయ్యాడు.ఎన్నిసార్లు తిరిగి రావాలని భార్యను కోరిన రాకపోవడంతో మనస్థాపం చెంది ఆదివారం రోజున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతన్ని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎమ్ఎంజీఎం కు తరలించారు.చికిత్స పొందుతూ బుధవారం మరణించారు.మృతుడి తండ్రి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## నూతన చట్టాలపై అవగాహన అవసరం: పోలీస్ కమీషనర్. ఎం.శ్రీనివాస్




ప్రజా గొంతుక న్యూస్/రామగుండము

దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. భారతీయ న్యాయ సంహిత(బి ఎన్ ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష( బి ఎన్ ఎస్ ఎస్) భారతీయ సాక్ష్య అధినియం-2023పై పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు ఈరోజుతో ముగిశాయి. అడిషనల్ డిసిపి రాజు అధ్వర్యంలో కమీషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై అధికారులు, సిబ్బంది తో మాట్లాడారు,జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాలు అమలులోకి వస్తున్నాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా నూతన చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించి, శిక్షణా తరగతుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. నెల రోజులపాటు సమయపాలన పాటిస్తూ అందరికీ అర్థమయ్యేలా తరగతులు బోధించిన ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, సంతోష్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పి.వంశీకృష్ణ, బి శ్రీనివాస్, కే రాము, ఏ సంతోష్, కే శ్రీనివాస్, కానిస్టేబుల్ కే తిరుపతి, ఎన్. శ్రీనివాస్ లను సిపి ప్రశంస పత్రాలు అందచేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్స్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు రాజేష్, వినీత, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం ఎమ్మెల్సీ కోటిరెడ్డి




ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//నాగార్జునసాగర్ నియోజకవర్గం//తిరుమలగిరి

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్) మండలం,బోయగూడెం గ్రామంలయం.సి.కె.ఆర్ యువసేన అధ్వర్యంలోనిర్వహించినఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి క్రీడా పోటీలను రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూఆరోగ్యవంతమైన సమాజాన్ని క్రీడామైదానం నుంచే ప్రారంభం అవుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం కలుగుతుందని ఎమ్మెల్సీ కోటి రెడ్డి అన్నారు.అనంతరం క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు.బోయగూడం వర్సెస్ రాజవరం జట్ల ఫ్రెండ్లీ మ్యాచ్ కు టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బి.వి రమణ రాజు,మాజీ సర్పంచ్ వంగూరి కృష్ణ ప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ వంగూరి రేణుక బుజ్జయ్య,మాజీ గరకనేట్ తండా ఉపసర్పంచ్ కిషోర్ నాయక్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కున్ రెడ్డి లింగారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మాలే సత్యం రెడ్డి,దుర్గా రెడ్డి,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి, గడ్డమీది నాగార్జున,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రవీందర్ రెడ్డి,పొదిల మల్లయ్య,శ్రావణ్ కుమార్,లింగాల రవి,కోరే రమేష్, జలెందర్ రెడ్డి,గ్రామ యువకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తెచ్చిన ప్రతి పథకంలో కేసీఆర్ ఏ-1 ముద్దాయి

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ప్రతి పథకంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రథమ ముద్దాయిగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ కమిషన్‌పై.. మేము దొంగతనం చేస్తాం కానీ మమ్మల్ని ఎవరు అడగొద్దు అనేలా బీఆర్ఎస్ వాదన ఉందని ఎద్దేవా చేశారు. ఏ కమిషన్ వేసినా కమిషన్‌ను ప్రశ్నించడం, ఎదురు దాడి చేయడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. విద్యుత్ కమిషన్ విషయంలో హై కోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకుందామని సూచించారు. ఏ కమిషన్ వేసినా దానికి సమాధానం చెబుతామని బీఆర్ఎస్ నేతలు అన్నరు.. అలాంటప్పుడు ఎందుకు హైకోర్టును ఆశ్రయిస్తున్నరని ప్రశ్నించారు. మీ నాయకుడిని హౌస్‌కి రమ్మంటే రాడుని.. ఆయన వస్తే ప్రతి అంశం సభలోనే చర్చిస్తామని అన్నారు.బీఆర్ఎస్‌కు అసెంబ్లీలో ఏ అంశాలు ఎత్తుకోవాలని తెలవడం లేదని సెటైర్ వేశారు. రైతు రుణమాఫీని రాజశేఖర్ రెడ్డి తర్వాత ఇప్పుడు మళ్లీ రేవంత్ రెడ్డి సర్కార్ చేసిందని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేకపోయారన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ధ్వజమెత్తారు. అసలు అజెండా ఏందో ఫిక్స్ చేసుకోండని బీఆర్ఎస్‌కు చురకలంటించారు. ఫ్రీ బస్ బాగోలేదని.. ఆటో వాళ్ళను ఎగేస్తున్నారని మండిపడ్డారు. ఫ్రీ బస్సు ఉండదని అబద్ధాలు చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఫైర్ అయ్యారు. ప్రభుత్వ పథకాల్లోల ఏమైనా లోపాలు ఉంటే సలహాలు సూచనలు ఇవ్వండన్నారు. ప్రతి అంశంపైన కేసీఆర్ పేరు చర్చకు ఎందుకు వస్తుందో తెలుసుకోవాలని అన్నారు. కమిషన్లను తప్పుపట్టడం, విచారణ తప్పుపట్టడం బీఆర్ఎస్ మానుకోవాలని హితవు పలికారు. జాబ్ కేలండర్‌ను ప్రిపేర్ చేస్తున్నాం. ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసే వాళ్ళ ట్రాప్‌లో నిరుద్యోగులు పడొద్దని సూచించారు. సామాన్యుడు చెబితే కూడా కాంగ్రెస్ వింటది.. ఇంకా ప్రభుత్వంలో ఉన్నట్లు భ్రమ పడకండి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఇచ్చిన అన్ని గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ప్రజలు దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ చెప్పారు.

## ఈ నెల 28 న పాత వాహనాల విడిభాగాల వేలం



ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

పారదర్శకంగా ఆశావాహుళ సమక్షంలో వేలం నిర్వహి స్తానని తెలియజేసిన జిల్లా ఎస్పి

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన నిరుపయోగంగా ఉన్న వాహనాల పాత బ్యాటరీలు, టైర్లు, వాహనాల విడిభాగాలు తదితర ఇతర వస్తువులను వేలం వేస్తామని జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐ పి ఎస్ గారు తెలియజేశారు. వాటిని కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆధార్ కార్డుతో ఈ నెల అనగా 28-06-2024వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు.ఈ యొక్క కమిటీకి చైర్మన్ గా జిల్లా అదనపు ఎస్పీసదానందం వ్యవహరించనుండగా, నోడల్ అధికారిగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ మోటార్ ట్రాన్స్పోర్టు అధికారిగా సంతోష్ సభ్యులుగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సతీష్,ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వ్యవహరించనున్నారు. సందేహాలు నివృత్తికై నోడల్ అధికారి 8712670107 కి కాల్ చేయవల సిందిగా కోరడ మైనది.

## నల్లగొండలో నిర్వహిస్తున్న కేవీపీఎస్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులు




ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

మతం- మతోన్మాదం” అనే పాఠ్యాంశాన్ని బోధిస్తున్న టీచర్ పిట్టల రవి శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పాల్గొన్నారు

## వలస ఆదివాసీల ఎడల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపరాదు




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి

ప్రజా గొంతుక జూన్ 27 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలం రాచన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన రాచన్నగుట్ట గ్రామంలో రాచన్నగూడెం మాజీ సర్పంచ్ కొర్సా గణపతి అధ్యక్షతన జరిగిన వలస ఆదివాసీ గ్రామల ముఖ్యల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి.పాల్గోని మాట్లాడుతూ వలస ఆదివాసీల ఎడల రాష్ట్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చి,నీటి సౌకర్యం కల్పించాలని,ముఖ్యంగా వలస ఆదివాసీ గ్రామాలకు రక్షిత మంచినీరు,విద్యుత్,రహదారి సౌకర్యం,విద్యా,వైద్య సదుపాయం,రేషన్ కార్డులు,కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని అందుకు అవసరమైనన్ని నిధులు కేటాయించి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేసారు.తక్షణమే వలస ఆదివాసీ పోడు భూములను సర్వే చేసి పట్టాలివ్వాలని వారి గ్రామాలకు,ఇండ్లకు గ్రామ పంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా వారి ఎడల అటవీ అధికార్ల దాడులు,దౌర్జన్యాలు,పోలిస్ నిర్బంధం ఆపాలని,వలస ఆదివాసీలకు ఇతర ఆదివాసీ గిరిజనులకు అందినట్లే ప్రభుత్వ సబ్సిడీలు,సౌకర్యాలు,ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నూపా భాస్కర్,పోతుగంటి లక్ష్మణ్,స్థానిక ఎంపిటీసి మడకం విజయ,మాజీ సర్పంచ్ కొర్సా గణపతి మండల నాయకులు పద్దం లక్ష్మణరావు,యర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు పద్దం వెంకటేష్,పొడియం కిరణ్ కుమార్,సోయం అఖిల్ రమేష్,మడకం రవి,మడకం సంతోష్,మడివి ఆది,పొడియం రాజు,కొవ్వాసి రాజు,మడకం వీరభద్రం,సోడె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జూలై నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖపై సంభందిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు, వాటిలో అందుబాటులో ఉన్న సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, తొలిమెట్టు కార్యక్రమాల అమలు తదితర అంశాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు జులై మొదటి వారంలో బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తొలి మెట్టు కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, పిల్లలకు ప్రతి రోజూ చదవడం, రాయడం వంటి అభ్యాసనలు చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు.10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి బోధించే ఉపాధ్యాయుల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు. జూలై నెల నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఉదయం లేదా సాయంత్రం ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు, జి.సి.డి.ఓ.- జి.కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యా శాఖ అధికారి: ఏ ఐ ఎస్ ఎఫ్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ప్రైవేటు విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కేంద్రంలో నడుస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవడం లో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ, ప్రైవేటు స్కూల్స్ విచ్చల విడిగా చెలరేగిపోతుంటే, నిమ్మకు నేరెత్తన్నట్టుగా జిల్లా విద్యాధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం అని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేటు స్కూళ్లపై, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ప్రైవేటు స్కూల్లలో బుక్స్, యూనిఫామ్, షూ ,టైం బెల్ట్, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని తదితర వస్తువులు స్కూల్లో అమ్మ కుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే కాకుండా అధిక ఫీజులు నియంత్రించి, ఫీజుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రజా పాలనలో పారదర్శకత్వే అత్యంత ప్రామాణిక్యం

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు**

**ఇకపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష**

**రైతుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి**

**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు గౌరవంతమైన పాలన అందించేందుకు అధికారులు జవాబు దారితనంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఐడిఓసి సమావేశం మందిరంలో జిల్లా అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు కూచూకుళ్ల దామోదర్ రెడ్డి,గోరేటి వెంకన్న, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నీటిపారుదల,రెవిన్యూ,వైద్య ఆరోగ్య,మెడికల్ కళాశాల,విద్యుత్, పౌరసరఫరాలు,మిషన్ భగీరథ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు జవాబు దారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలని మంత్రి సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై ప్రజలకు అధికారులు గౌరవిస్తూనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని ఆయన చెప్పారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంతో పని లేకుండానే ప్రతి ఒక్కరికి కావలసిన సమాచారాన్ని అందించాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇందిరమ్మ పాలన అందించాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులు అదేవిధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతులందరికీ సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిధులకు ఎలాంటి కొదవలేదని, ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో అభివృద్ధి పనుల పురోగతిలో వేగం పెంచాలన్నారు.ముందుగా ఆయన నీటిపారుదల శాఖ పై సమీక్షించారు.మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కావలసిన భూసేకరణ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా రానున్న రానున్న ఆరు మాసాల్లో ప్రాజెక్టును పూర్తిచేసి ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికే ఇప్పటికే అధికభాగంపనులు పూర్తయినందున మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు ఆయకట్టు పరిధిలోని ప్రతి రైతు పొలానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కాలువల్లో జనుము, చెత్త తొలగించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో కావలసిన ఎస్టిమేషన్ నివేదికలను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు, భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదు తో పాటు నష్టాన్ని రికవరీ చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికై ప్రతి గ్రామంలోని రైతుల నుండి వివరాలను స్వీకరించేందుకు ప్రత్యేక ప్రొఫార్మాలను రూపొందించి, భూ యజమాని పేరు, భూమి అతనికి ఎలా వచ్చింది పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసి ధరణి సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ గా నిలిచేలా ధరణి సమస్యల పరిష్కారం జరగాలన్నారు. అధికారులు ప్రజలకు చిత్తశుద్ధితో జవాబుదారితనంగా పనిచేసే వారికి రెండు చేతులు జోడించి నమస్కరిస్తామని, అందుకు అనుగుణంగా పనిచేసే అధికారులకు అదే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తన నిధుల నుండి 50 లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు సిబ్బంది వసతులకు కావలసిన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి గొప్పదన్నారు. ప్రతి ఒక్క డాక్టర్ సేవా భావంతో ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, డాక్టర్లు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీకి జిల్లా ఆసుపత్రికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తనకు వద్దకు వచ్చే 100 మంది రైతుల్లో ఎక్కువ మంది ధరణి సమస్యలపైనే వస్తున్నారని, ధరణి సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా వారి సమస్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బిజినపల్లి మండలంలోని ఎన్నికల ముందు హడావిడిగా మార్కండేయ ఎత్తిపోత పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించిందని, ఏడు నెలల గడిచిన ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు.ఇంతకు ఆ ప్రాజెక్టు పనులు జరుగుతాయా జరగవాని అధికారులను ఆయన ప్రశ్నించారు.అధికారులు తమ శాఖల పురోగతి అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలతో సంబంధిత సమస్యలపై చర్చిస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని సూచించారు. అధికారులు పూర్తి పారదర్శకంగా పనిచేయాలి. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మంత్రివర్యులు, శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు సూచనలు చేసిన విధంగా ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా తాహసిల్దార్లు రానున్న వారం రోజుల్లో పెండింగ్ ధరణీ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం రాత్రి 9 గంటకు ప్రతిరోజు టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించడంతో పాటు ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిర్లక్ష్యం వహించే తాహసిల్దార్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల అయ్యే ప్రతి నీటిని జిల్లాకు రైతాంగానికి వినియోగించాలంటే ప్రతి నియోజకవర్గంలో ఐదు టీఎంసీల నీటి నిలువల కోసం ఒక రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూషన్ కెనాన్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.డిండి లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కృష్ణానది నుండి ఎత్తిపోసిన నీరు మళ్లీ కృష్ణా నదిలోకే వెళుతుందని తద్వారా విద్యుత్ ఖర్చు వృధా అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సేవ్ గవర్నమెంట్ ల్యాండ్స్ అనే నినాదంతో విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న నిజమైన వారికే పోడు భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. తన నియోజకవర్గంలో కొత్తగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, ప్రతిరోజు రైతులు తనతో వాగ్వివాదం చేస్తున్నారని, రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు పరిష్కారాన్ని త్వరతిగతన చర్యలు చేపట్టాలన్నారు. ధరణిలో కొంతమంది పట్టా రైతుల భూములు ఇళ్ల స్థలాలుగా చూపిస్తున్నాయని, వాటిని రెవెన్యూ అధికారులు సరి చేయాలని చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చించి అభివృద్ధి పలాలను ప్రజలకు చేరేలా అధికారుల కృషి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో మొన్న గాలివానకు 200 కు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. కొంతమంది ఎఈలు ప్రజా ప్రతినిధులు చెప్తే వినాలని ధోరణిలో ఉన్నారని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. ధరణి, రెవిన్యూ సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు వినయంతో వారికి సమాధానం చెప్పి పని అవుతుందో లేదో అనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, చీర్ల శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపి, శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నియోజకవర్గానికి తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు



సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల టౌన్: మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిలువ తగ్గుమొఖం పట్టడంతో మంచిర్యాలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా సకాలంలో స్పందించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోవడంతో ప్రాజెక్టులో నీటి నిలువలుపడిపోయి మంచిర్యాల నియోజకవర్గానికి సరఫరా చేసే పంపు హౌస్ కు భూగర్భనీరు అందకుండాపోయింది. నీటి సరఫరాలో ఎలాంటి అవాంతరం కలగవద్దని భావించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తక్షణం స్పందించి అధికారులను పురమాయించారు. గురువారం మున్సిపల్ అధికారులు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, హాజీపూర్ మండల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు ఎల్లంపల్లికి వెళ్లారు. పంపు హౌజ్ వరకు నీటి కాలువను తవ్విస్తున్నారు. నిరంతరం పంపు హౌస్ కు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ఎల్లంపల్లి ప్రాజెక్టు లో ఉన్న మిషన్ భగీరథ పంపు హౌస్ ను సందర్శించి నీటి మళ్లింపు పనులను పరిశీలించారు. నీటి ఎద్దడి రాకుండా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు పంపిణీ



డాక్టర్స్ వాజిహుద్దీన్,మాధురి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా 11 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల వయసు గల ఆడపిల్లలకు రక్తహీనత నుండి రక్షించడానికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ దినంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.వారి ఆదేశానుసారం కుల్కచర్ల మరియు చౌడపూర్ మండలాల్లోని అప్పర్ ప్రైమరీ స్కూల్,హై స్కూల్,ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలందరికి ఒక్కో ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ 60ఎంజి మింగించడం జరిగింది.కుల్కచర్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ కాలేజీ లలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ వాజిహుద్దీన్ మాధురి,చంద్ర ప్రకాష్ ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ను వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి,అధ్యాపకులు మరియుఆసుపత్రి సిబ్బంది స్వరూప రాణి,సూపర్వైజర్స్ యాదమ్మ,విజయలక్ష్మి, సుజాత, జంగమ్మ,ఆశకార్యకర్తలు స్వరూప, లావణ్య,సునీత పాల్గొన్నారు.

## చౌటుప్పల్ సింగల్ విండో చైర్మెన్ గా మళ్ళీ బాధ్యత లు స్వీకరించిన చింతల దామోదర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



22వ తారీకు నాడు కమిటీని రద్దు చేయడంతో వైస్ ఛైర్మెన్ చెన్నైగోని అంజయ్య ఛైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే బాడీ మొత్తం అందరిని రద్దు చేయాలి కాని ఆగురు సభ్యులని మాత్రమే చేశారు.. వీటి మీద హైకోర్టు వెళ్లడం జరిగింది.12వ తేదీన జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. నోటీస్ ఇవ్వకుండా కమిటీ ని రద్దు చేశారు..ప్రవీణ్ డిఎస్ఓ తప్పుడు నిర్ణయం వళ్ళ ఈ పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. నిన్న హై కోర్టులో కోర్ట్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పక పోవడంతో పాత కమిటీ కొనసాగించాలని న్యాయమూర్తి ఆర్డర్ చేస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ రోజు ఆ ఆర్డర్ కాపీ వచ్చిందనీ జనరల్ బాడీ నిర్వహించడం లేదు అని చెప్పారు. కరోనా టైమ్ లో ప్రభుత్వం చేపినట్టుగా రెండు సంవత్సరాలు జనరల్ బాడీ నిర్వహించలేదు.రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్నాము.ఎరువుల నిల్వచేసుకుటుంన్నాము. ఈ మధ్య కాలం లో రాజకీయ ల మధ్య సొసైటీ ఆగం అయినది.ఈ రోజు కోర్టు ఇచ్చిన తీర్ప వళ్ళ రైతులు గెలిచారు...సోసైటి గెలిచిందనీ ఆయన అన్నారు.

## నూతన సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



ప్రజా గొంతుక జూన్ 27 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో పద్దం నరసింహారావు నూతన సాయికిషోర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా యాజమాన్యం ఎమ్మెల్యే జారెను ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొబ్బరికాయ కొట్టి సాయి కిషోర్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించడం జరిగింది.సాయి కిషోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యం ని అభినందిస్తూ సరసమైన ధరలకు విక్రయిస్తూ మండల ప్రజల మన్ననలు పొందాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్థానిక తదితరులు పాల్గొన్నారు.



## పీడీ యాక్ట్ నమోదు

వలిగొండ జూన్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన వేముల నరేందర్ పై గతంలో కాంట్రాక్టర్లను ప్రభుత్వ ఉద్యోగులను మహిళలను బెదిరింపులకు గురి చేస్తున్నాడని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా అతనిని నల్గొండ జిల్లా జైలుకు తరలించారు.రాచకొండ సిపి ఆదేశాల మేరకు పిడి యాక్ట్ నమోదు చేసినట్లు రాచకొండ పోలీసులు.తెలిపారు వేముల నరేందర్ ను నల్లగొండ జిల్లా జైలు నుండి చర్లపల్లి జైలుకు తరలించినట్లు తెలిపారు




## మంచిర్యాల నియోజకవర్గానికి తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు



సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల టౌన్: మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిలువ తగ్గుమొఖం పట్టడంతో మంచిర్యాలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా సకాలంలో స్పందించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోవడంతో ప్రాజెక్టులో నీటి నిలువలుపడిపోయి మంచిర్యాల నియోజకవర్గానికి సరఫరా చేసే పంపు హౌస్ కు భూగర్భనీరు అందకుండాపోయింది. నీటి సరఫరాలో ఎలాంటి అవాంతరం కలగవద్దని భావించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తక్షణం స్పందించి అధికారులను పురమాయించారు. గురువారం మున్సిపల్ అధికారులు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, హాజీపూర్ మండల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు ఎల్లంపల్లికి వెళ్లారు. పంపు హౌజ్ వరకు నీటి కాలువను తవ్విస్తున్నారు. నిరంతరం పంపు హౌస్ కు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ ఎల్లంపల్లి ప్రాజెక్టు లో ఉన్న మిషన్ భగీరథ పంపు హౌస్ ను సందర్శించి నీటి మళ్లింపు పనులను పరిశీలించారు. నీటి ఎద్దడి రాకుండా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



## పాల సంఘం నూతన చైర్మన్ గా పర్వతం సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



వలిగొండ జూన్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్ గా పర్వతం సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఇద్దరు నూతన డైరెక్టర్లను కూడా ఎన్నుకున్నారు. మొదట మంద ప్రేమదాసును, బుగ్గ మల్లయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి, మాజీ చైర్మన్లు వడ్డేమాన్ ఎల్లయ్య కొమ్మిడి వెంకటరెడ్డి, కంబాలపల్లి యాదయ్య, పర్వతం రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా దుమ్ముగూడెం సి.ఎస్.ఐ స్కూల్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత ఏడాది ఇదే సమయంలో పూర్వ విద్యార్థుల సహకారంతో, అన్ని హంగులతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి, దుమ్ముగూడెం సిఎస్ఐ పాఠశాలను పునఃప్రారంభించారు. ఏడాది తిరిగే లోపు ఇదే పాఠశాల మళ్లీ సమస్యల నిలయంగా మారింది. పాఠశాల భవనానికి కరెంటు లేక, భవనం చుట్టూ అడవిని తలపిస్తూ చెట్లు ఉండడం వల్ల తరగతి గదిలోకి వెలుతురు వెలువడక చీకటి గదిలో ఉంటూ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో చుట్టుపక్కల వారి ఇళ్ల నుంచి మంచినీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా వర్షాకాల సమయంలో మధ్యాహ్న భోజనం వండుటకు వంట షెడ్డు లేక ఆరుబయట వంట చేయవలసి వస్తుంది. పాఠశాల ప్రాంగణంలో చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం వల్ల విద్యార్థులు టాయిలెట్స్ కి వెళ్లేటప్పుడు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ విధంగా అనేక సమస్యలకు నిలయంగా దుమ్ముగూడెం సిఎస్ఐ పాఠశాల మారింది. ఇదిలా ఉండగా ఈ పాఠశాలను మండల పరిషత్ పాఠశాల గా మార్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న, అధికారులు పట్టించుకోవట్లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సీఎస్ఐ యాజమాన్యం స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని లేదా పాఠశాలను మండల పరిషత్ పాఠశాలగా మార్చేందుకు అధికారులు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుకుంటున్నారు.

